## మోడల్ పేపర్ – I

# ప్రథమ భాష తెలుగు పేపర్–2

సమయం: గం.2:45 ని    మార్కులు: 40

**పార్ట్ – A & B**

**పార్ట్ – A**

I అవగాహన – ప్రతిస్పందన    12 మా

1 అ) ఈ క్రింది వాక్యాలను సంఘటన వరుసక్రమంలో రాయండి    4×1=4 మా

అ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు

ఆ మిధిలలో అహల్యా గౌతముల పెద్ద కుమారుడైన శతానందుడు రామ దర్శనం చేసుకున్నాడు.

ఇ. ఇచ్చిన మాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు

ఈ. నారద మహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

ఆ) కింది పద్యమును చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి    4×1=4 మా

విద్యచే భూషితుండయి వెలయుచున్నఁ
దొడరి వర్జింపనగుఁ జుమీ దుర్జనుండు
చారు మాణిక్య భూషిత శస్తమస్త
కంబయిన పన్నగము భయంకరము గాదె

ప్రశ్నలు

2. చదువుకున్నప్పటికీ విడువదగిన వాడెవడు?
3. 'మస్తకం' అంటే ఏమిటి?
4. ఈ పద్యంలో భయంకరమైనది ఏది
5. ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

ఇ) కిందిపేరా చదివి ప్రశ్నలకు జవాబుల్వండి    4 × 1/2 = 2మా

సాహితీ సృజనలో అంతర్జాతీయ కీర్తినందుకొన్న మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీత జ్ఞుడిగా, చిత్రకారునిగా బహుముఖప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేవి జనగణమనగీతం, గీతాంజలి. జనగణమన మన జాతీయ గీతంగా పేరొందినది. బంగ్లాదేశ్ జాతీయగీత కూడా వీరి లేఖిని నుండి వెలువడినవే. ఇలా రెండు జాతీయ గీతాలను అందించిన కవిగా అపూర్వచరిత్ర సృష్టించారు. శాంతి నికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించి గురుదేవుడుగా కీర్తింపబడ్డారు. 1913లో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

ప్రశ్నలు

6. రవీంద్రుని పేరు చెప్పగానే స్ఫురించే రచనలు ఏవి?

9. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారు చేయండి?

ఈ లేఖను చదివి జవాబులు వ్రాయండి $4 \times 1/2 = 2$ మా

నరసాపురం,
21.12.16.

ప్రియమిత్రుడు స్వరూప్‌కు,

ఉభయ కుశలోపరి, నీ ఉత్తరం అందింది. అందులో నీవు చదివిన పుస్తకం గురించి రాశావు. చాలా సంతోషం. నేను కూడా ఒకమంచి పుస్తకం చదివాను.

చిన్నయసూరిగారి 'నీతి చంద్రిక' చదివాను. దానిలో స్నేహ ధర్మాన్ని ఎంతో చక్కగా చెప్పారాయన. సజ్జన సాంగత్యం వల్ల కలిగే లాభాలు, దుర్జన సాంగత్యం వల్ల కలిగే నష్టాలను పాత్రల ద్వారా చెప్పిన తీరు అద్భుతం. చక్కని నీతులు కథల రూపంలో చెప్పి మనలో పరివర్తనకు బాటలు వేశారు చిన్నయసూరి. నీవు ఇంకా బాగా చదువుతావని ఆశిస్తూ.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
జాషువా

చిరునామా:
వై.స్వరూప్,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అంతర్వేది పాలెం, సఖినేటిపల్లి (మండలం)
తూ॥గో॥ జిల్లా.

ప్రశ్నలు:

10. లేఖ ఎవరు, ఎవరికి రాశారు?
11. లేఖలో ఏ గ్రంధం గురించి చెప్పబడింది?
12. ఆ గ్రంధంలో సూరి ఏమి చెప్పారు?
13. ఎవరి సాంగత్యం లాభాన్ని కలిగిస్తుంది?

**II** వ్యక్తీకరణ – సృజనాత్మకత 18 మా

ఉ. ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయండి. $2 \times 2 = 4$ మా

14. మారీచుని పాత్ర స్వభావాన్ని రాయండి
15. రాముడు పట్టాభిషిక్తుడు అవుతున్నాడు అంటే, అంతకన్న నాకు ఆనందమేముంటుంది? అని కైక మంధరతో అన్న

మాటలు బట్టి, మీరు ఏమి గ్రహించారు?

క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

16. రామాయాణాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాన్ని విశ్లేషించండి

(లేదా)

''జ్ఞానాన్ని పొందడంలో నిరంతరం అప్రమత్తులై ఉండడం ఉత్తమ విద్యర్థుల లక్షణం'' సమర్థిస్తూ రాయండి.

ఋ ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి $2 \times 5 = 10$మా

17. మీరు చూసిన పల్లెటూరిలోని మనుషుల మధ్య సంబంధాలను, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి?

లేదా

మాతృభావన పాఠ్యాంశాన్ని 'ఏకాంకిక' లేదా శివాజీ ఏకపాత్ర రూపంలో రాసి ప్రదర్శించండి?

18. గ్రంధాలయాల ఆవశ్యకత, ప్రయోజనాలు, సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రం తయారు చేయండి?

లేదా

మీరు చదివిన ఏదేని పంచతంత్రకథను రాయండి.

## పార్ట్ - B

సమయం: 30 ని మార్కులు: 10

**III** భాషాంశాలు (పద జాలం - వ్యారణాంశాలు)

క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదు చేయండి 20 × 1/2 = 10 మా

1. 'ఇప్పుడు నావృత్తాంతము పరులతో జెప్పికోలును యుక్తము గాదు' ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి. ( )

   1. ఇప్పుడు నా వృత్తాంతం పరులతో చెప్పుకోవడం యుక్తం కాదు.
   2. ఇప్పుడే నా వృత్తాంతం పరుల్తో జెప్పికోలును యుక్తము గాదు.
   3. ఇపుడు నాదు వృత్తాంతంబు ఇతరులతో చెప్పికోడం యుక్తముగాదు.
   4. ఇప్పుడు నా వృత్తాంతము పరులతోడ జెప్పికోలును యుక్తంబుగాదు.

2. లోభము మోహమును బుట్టించును - ఈ వాక్యానికి ఆధునిక వచనం గుర్తించుము. ( )

   1. లోభముచే మోహంబును పుట్టించును.
   2. లోభాద్మోహ ముత్పాద్యతి
   3. లోభం మోహాన్ని పుట్టిస్తుంది
   4. లోభముతో మోహబును బుట్టును.

3. సుమతి సూర్యోధయంను ఆపింది. (దీనికి కర్మణి వాక్యాన్ని గుర్తించండి.) ( )

   1. సుమతి సూర్యోధయం ఆపింది.
   2. సూర్యోదయము సుమతిచేత ఆపబడినది.
   3. సూర్యోదయము చేత సుమతి ఆపబడినది
   4. సుమతి కూడా సూర్యోదయం ఆపింది.

4. ఈ విషయం బౌద్ధమత గ్రంథాలచేత తెలియబడుచున్నది కర్తరి వాక్యం గుర్తించండి ( )

   1. బౌద్ధమత గ్రంథాలు ఈ విషయం తెలియజేస్తున్నాయి.
   2. బౌద్ధమత గ్రంథాలకు ఈ విషయం తెలుసు
   3. ఈ విషయం తెలుసు బౌద్ధమత గ్రంథాలకు
   4. బౌద్ధమత గ్రంథాలలో ఈ విషయం ఉంది.

5. ''వరికుప్పచేలో నీరు పడ్డది, నీవురావాలి'' అని రచయితతో కోటయ్య అన్నాడు. దీనికి పరోక్ష కథనం గుర్తించండి. ( )

1. వరికుప్ప చేలో నీరు పడిందని కోటయ్య అన్నాడు.
2. వరికుప్ప చేలో నీరు పడ్డదని, రచయితను రమ్మని కోటయ్య రచయితతో అన్నాడు.
3. వరికుప్పచేలో నీరు పడిందని అన్నాడు.
4. చేలో వరికుప్పకు నీరు చేరిందని కోటయ్యతో రచయిత అన్నాడు

6. వఱదైన చేను దున్నవద్దని కవి అన్నాడు – ప్రత్యక్ష రచయిత అన్నాడు ( )
1. ''వఱదైన చేనును దున్నకూడదు'' అని కవి అన్నాడు.
2. ''వఱదైన చేనును దున్ను'' అని కవి అన్నాడు.
3. ''వఱదైన చేనును దున్ను వద్దు'' అని కవి అన్నాడు.
4. కవి అన్నాడు ''వఱదైన చేనును దున్నుము'' అని

7. స్త్రీల సమూహం మాకు ప్రేరణ నిచ్చింది – వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )
1. స్త్రీల సమూహానికి మేము ప్రేరణ నివ్వలేదు.
2. స్త్రీల సమూహంలో మా ప్రేరణ నివ్వలేదు.
3. స్త్రీల సమూహం మా ప్రేరణ గ్రహించలేదు.
4. స్త్రీల సమూహం మాకు ప్రేరణ నివ్వలేదు.

8. ఆమె పాటలు విని వంట చేసింది – ఏ రకమైన వాక్యమో గుర్తించండి ( )
1. సంశ్లిష్టం 2. సంయుక్తం 3. చేద ర్థకం 4. భావార్థకం

9. రామలక్ష్మణులు అడవికి వెళ్ళారు – ఏ రకమైన వాక్యమో గుర్తించండి. ( )
1. సంయుక్తము 2. చేదర్థకము 3. ప్రార్థనాధ్యర్థకం 4. విధ్యర్థకం

10. అలాంటి మాటలను మీరెలా భరించ గలిగారు? ఏ రకమైన వాక్యల ( )
1. సంశ్లిష్టం 2. విధ్యర్థకం 3. ఆశీరార్థకం 4. ప్రశ్నార్థకం

11. చిన్నతనంలో చదువుకున్నట్లయితే తరువాత సంపాదించుకోవచ్చు (ఇది ఏ రకమైన వాక్యం గుర్తించండి.) ( )
1. విధ్యర్థకం 2. చేదర్థకం 3. సంశ్లిష్టం 4. సామాన్య వాక్యం

12. అల్లరీ చేయవద్దు – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి ( )
1. నేషేదార్థకం 2. సామర్థ్యార్థకం 3. సంశ్లిష్టం 4. సంయుక్తము

13. సామాన్యులు కూడా అధ్భుతాలు సాధించగలరు – ఏ రకమైన వాక్యమో గుర్తించండి ( )
1. విధ్యర్థకం 2. సామర్థ్యార్థకం 3. నిషేదార్థకం 4. చేదర్థకం

14. దీర్ఘాయుర్ధాయము కలుగు గాక – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి ( )

1. విధ్యర్థకం 2. సంశ్లిష్టం 3. ఆశీరాద్యార్థకం 4. చేదర్థకం

ఈ కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

15. కలుపు తీయడం
16. శ్రీరామరక్ష
17. బ్రహ్మాస్త్రం

ఈ క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

18. రూపమాపడం
19. కంపించి పోవడం
20. కష్టఫలం